ఒక గంట
బైబిల్
అధ్యయనం

# ఆయన అద్భుతమైన వెలుగులోకి



www.OneHourBibleStudy.com

నీ వాక్యము వెల్లడి అగుటతోడనే వెలుగు
కలుగును అవి తెలివిలేనివారికి తెలివి
కలిగించును.

కీర్తనలు 119 :130

# సిద్ధపాటు

రక్షణ యొక్క ప్రణాళికను వివరించడానికి ఈ క్రింది బైబిల్ అధ్యయనం సిద్ధం చేయబడినది. సాధారణ పద్ధతిలో ఒక భోదకునితో చర్చించే విధంగా పాఠం రూపంలో లేదా స్వీయ అధ్యయనం కొరకు కూడా సిద్ధం చేయబడినది. కావాలనుకుంటే దీనిని రెండు భాగాలుగా విభజింపవచ్చు. ప్రతీ 30ని॥ల వ్యవధిలో విరామం తీసుకోవచ్చు. విరామ సమయంలో "సువార్త" లను అధ్యయనం చేయ మనవి.

పాల్గొనే ప్రతి విద్యార్ధి ఈ అధ్యయనం యొక్క కాపీని, ఒక బైబిల్, పెన్ లేదా పెన్సిల్ కలిగి యుండాలి. లేఖనాలను చదివినప్పుడు ప్రతీ విద్యార్థిని కొన్ని ప్రశ్నలకు స్పందించడం, "ఖాళీలను పూరించమని" అడగడం జరిగింది. అదనపు వ్యాఖ్యానాలు మరియు అనుబంద లేఖన సూచనలు, లోతైన అధ్యయనం కొరకు మరింత సమాచారం 14వ పేజి నందు ఇవ్వబడింది.

ఈ బైబిల్ అధ్యయనంలో పాల్గొనేవారు ఆయన యొక్క వాక్యాన్ని గ్రహించడానికి కావలసిన సహాయం కోసం ప్రార్ధన ద్వారా అడగమని సూచిస్తున్నాము. "నీ ధర్మ శాస్త్రమును బట్టి నేను ఆశ్చర్య కార్యములు చూచుటకై నా కన్నులు తెరువుము" అని దావీదు ప్రార్థించిన రీతిగా మనం కూడా ఆయన యొక్క సహాయం కొరకై అడుగుదాం.

ఆయన యొక్క **"అద్భుతమైన వెలుగులోకి"** మన మందరం కలసి ప్రయాణం చేయుటలో దేవుడు మనందరనీ దీవించి ఆశీర్వదించును గాక.

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయుడి". – 1 పేతురు 2:9

# పరిచయము

చీకటి గదిలో నుండి సూర్యకాంతిలోకి వెళ్ళినపుడు, ఆ కాంతి కళ్ళు చెదిరేటట్లు చేస్తుంది. మన కళ్ళు ఆ కాంతికి అలవాటు పడినపుడు మన చుట్టు ఉన్న దృశ్యాలు, ప్రకృతిని చూచి మనం ఆనందించవచ్చు. అదే విధంగా లేఖనాల వెలుగులోకి మనం చూచినప్పుడు, సత్య వాక్యపు వెలుగు కొన్నిసార్లు బాధించవచ్చు. అయినప్పటికి మన ఆధ్యాత్మిక కనుదృష్టిని సరిచేసుకొన్నప్పుడు ఆ వెలుగులో నడవడంను మనం ఆనదించవచ్చు.

ఈ బైబిల్ అధ్యయనం దేవుని యొక్క అద్భుతమైన వెలుగులోకి మనం నడవడం కోసం రూపొందించబడింది. ఈ లేఖనాల్లోకి మనం ప్రయాణించడం వలన యేసుక్రీస్తు మరియు అపోస్తలుల కాలములో ఉన్నామనే భావన కలుగుతుంది. అంతేగాకుండా రక్షణ యొక్క ప్రణాళికను గూర్చి వారు చేసిన ఉపదేశము, భోద మనం వింటున్నాము.

ఈ ప్రణాళికను అనుసరించడానికి " సత్యవాక్యమును సరిగా ఉపదేశించువారిగా" జాగ్రత్త వహించవలెను.

ముఖ్యంగా క్రొత్త నిబంధన కాలక్రమానుసారం మూడు ప్రధాన విభాగాలుగా విభజించబడిన ఈ క్రింది వాటి మీద దృష్టిని కేంద్రీకరించవలెను.

1. **సువార్తలు**

   యేసు క్రీస్తు యొక్క మాటలు- క్రియల ప్రస్తావన

2. **అపోస్తలుల కార్యములు**

   అపోస్తలుల చర్యలు మరియు ఉపదేశములు ప్రస్తావన

3. **పత్రికలు**

   అపోస్తలుల కార్యముల గ్రంథములో ప్రారంభించబడిన సంఘములకు అపోస్తలులు వ్రాసిన పత్రికల ప్రస్తావన.

లేఖనములు పరిశుద్ధాత్మ ప్రేరణ వలన కలిగినవని, సొంత వ్యాఖ్యానము కాదని మనం విశ్వసిస్తాము. (2 పేతురు 1:20-21) అందువలన స్వచ్ఛమైన దేవుని వాక్యంకు, ఉపదేశంకు ఏమి కలపకుండా, ఏదీ తీసివేయకుండా కనుపరచడానికి చేసిన ప్రతి ప్రయత్నం సఫలమయింది. (ద్వితియోపదేశకాండము 4:2, సామెతలు 30:5-6).

ప్రభువుతో మీకున్న వ్యక్తిగత సంబంధాన్ని తగ్గించడం మా ఉద్దేశం కాదు, అలాగే మీ వ్యక్తిగత ఉద్దేశాలు, శాఖాసంబంధమైన సిద్ధాంతాలతో మిమ్మల్ని ఏకంచేయడం కూడా కాదని మనవి. వ్రాయబడినట్లుగానే సత్యాన్ని మీతో పంచుకోవడమే మా ఆశ. రక్షణ గూర్చిన నమ్మకాన్ని కల్గి ఉండేందుకు కేవలం పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ మాత్రమే మన అధికారమైయున్నది. అంతమందు మనుష్యుల యొక్క సిద్ధాంతాలు లేదా సాంప్రదాయాలు కాదు గాని, దేవుని వాక్యం మనల్ని తీర్పులోనికి తీసుకొస్తుంది.

**2 తిమోతి 3:15-16** చదువుట ద్వారా దేవుని వాక్యంలోనికి మన ప్రయాణం ప్రారంభిద్దాం...

# సువార్తలు

**యోహాను 1:1-5,14**

ఆదియందు ................ఉండెను, దేవుడై యుండెను, శరీరధారియై ఆయెను. యేసుక్రీస్తు జీవించు దేవుని వాక్యము.

**యోహాను 1:11-13**

ఆయనను అంగీకరించి, ఆయనలో విశ్వాసముంచిన వారికి, .............పిల్లలగుటకు యేసు అధికారము అనుగ్రహించెను. ఇది దైవికమైన జన్మ. ఆయన ఈ నూతన జన్మ గూర్చి ఒక రాత్రి యూదుల అధికారితో మాట్లాడాడు.

**యోహాను 3:1-8**

దేవుని రాజ్యములో ప్రతిఒక్కరు ప్రవేశించాలంటే యేసు నికోదేముతో చెప్పిన విధంగా మరల తిరిగి ................గాను ................గాను జన్మించాలి.

**యోహాను 3:16-21**

నికోదేముతో యేసు చెప్పాడు... ఎవరైతే ఆయనను ................ వారు నిత్యజీవము పొందుతారు. రక్షణకు అవసరమైన రెండు వేర్వేరు అంశాలను యేసు ప్రస్తావించారు, ఒకటి తిరిగి జన్మించడం, మరొకటి విశ్వసించడం. అయినప్పటికిని ఇది ప్రతికూలం కాదు. ఆత్మజన్మను అనుభవించడానికి, విశ్వసించడం అనునది ఏ విదంగా సంబంధాన్ని కలిగివుందో తరువాత లేఖనం వివరిస్తుంది.

**యోహాను 7:38,39**

ఆయనను విశ్వసిస్తే, మనం ఆయన............ పొందుకుంటామని ఇక్కడ కనుగొన్నాము మన ఆలోచన విధానం కంటే వాక్యసంబంధమైన నమ్మికలో అధికమైన మార్పు ఉంటుందని కనుగొన్నాము.వాక్యానుభావంలో కూడా ఇది ఫలితం ఇస్తుంది. విశ్వాసం లోబడుటకు మనల్ని ప్రోత్సహిస్తుంది. మరియు విదేయత దేవుని అంగీకారం మరియు దీవెనను తీసుకువస్తుంది.

**యోహాను 12:35,36&42,43**

నేడు యేసు దినములలో ఉన్నట్లుగానే, అనేక మంది ఆయనను ఆంగీకరిస్తారు. కాని, వేరేవారు ఏమి అనుకుంటారో, ఏం చేస్తారో అనే భయంతో ఆయనను....................

**యోహాను 12:44-48**

వారి భయానికి ప్రత్యుత్తరముగా ఆయన .............. తీర్పులోనికి తెస్తాడని యేసు హెచ్చరిస్తున్నాడు. అందువలన ఆయన తీర్పును తిరస్కరించకుండా మనం జాగ్రత వహించాలి, బదులుగా ఆయనను విశ్వసించాలి మరియు విధేయులవ్వాలి. ఇతరుల ఏమి మాట్లాడతారో, ఏం చేస్తారో అనేది పట్టించుకోకూడదు.

## యోహాను 17:17-20

యేసు సిలువ వేయబడక ముందు, శిష్యులకోసం చేసిన ప్రార్ధనకు ముందు ఈ విధంగా చెప్పారు. దేవుని వాక్యము................ఆయన మనకోసం కూడా ప్రార్థించారు. అపోస్తలుల భోద ద్వారా ఆయనను అంగీకరించబోయే వారి కోసం కూడా ప్రార్ధించాడు.

అపోస్తలుల భోదను కనుగొనడం ద్వారా, యేసు వారికి ఏమని భోదించమని చెప్పాడో మనం చదువుదాం. గొప్ప ఆజ్ఞను గూర్చిన క్రింది లేఖనాలను లూకా 24:45-49లో ఉన్న ఈ విషయాలు యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి, మృత్యుంజయుడై తిరిగి లేచిన తర్వాత, పరలోకమునకు ఆరోహణుడవక ముందు చెప్పబడిన మాటలు.

" అప్పుడు వారు లేఖనములు గ్రహించునట్లుగా ఆయన వారి మనస్సును తెరచి క్రీస్తు శ్రమ పడి మూడవ దినమున మృతులలోనుండి లేచుననియు యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో **ఆయన పేరట మారు మనస్సును పాపక్షమాపణయు** ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది. **ఈ సంగతులకు మీరే సాక్షులు.** ఇదిగో నా తండ్రి వాగ్ధానము చేసినది మీ మీదికి పంపుచున్నాను; మీరు పై నుండి శక్తి పొందు వరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను"

### ప్రశ్నలు :

యేసు ఆజ్ఞాపించిన సందేశాన్ని అపోస్తలులు ప్రకటించారా?

.............................................................

.............................................................

.............................................................

తండ్రి యొక్క వాగ్ధానం ఎలా నెరవేరింది?

.............................................................

.............................................................

.............................................................

యెరూషలేములో ఏమి ఉపదేశించబడిందో, ఏం జరిగిందో, చూడటానికి దేవుని వాక్యంలోకి మన ప్రయాణాన్ని కొనసాగిద్దాం...

# అపొస్తలుల యొక్క కార్యములు

**అపొ.కా 1:3-5**

అపొస్తలుల కార్యములు గ్రంధములో మనం ప్రవేశించినప్పుడు వెంటనే తండ్రి యొక్క వాగ్ధానం ...............లో బాప్తీస్మమని కనుగొంటాము.

**అపొ.కా 2:1-17**

అపొస్తలులు యెరూషలేములో ఉన్నప్పుడు, వారు, మరికొంతమందితో కలిసి పరిశుద్ధాత్మతో నిండి, సంతోషముగా అన్య ...........మాట్లాడటం ప్రారంభించారు. వాక్ శక్తి అనుగ్రహించిన కొలది (మాట్లాడడానికి ప్రేరేపించిన కొలది) అనేక దేశములకు చెందిన జనులు వారు అన్యభాషలతో మాటలాడుట విని, "ఇదేమి"? అని అడిగారు. అప్పుడు పేతురు ఆత్మను గూర్చిన వాగ్దానంను మరియు క్రీస్తు సువార్తను, అపొస్తలుల రక్షణ ప్రణాళికను వారికి వివరించెను.

**అపొ.కా 2:36-39**

పేతురు యొక్క వాక్యం విని యేసుక్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించిన తర్వాత, వారు వారి పాపాల నిమిత్తం విచారపడి, మేమేం చేయాలని పేతురును, మిగిలిన అపొస్తలులను అడిగారు. అప్పుడు పేతురు యేసుక్రీస్తు ఆజ్ఞాపించిన ఆజ్ఞను వారికి భోదించారు. లూకా 24:45-49.

ఈ అంశంలో పేతురు వ.38లో రక్షణ ప్రణాళికను గూర్చిన మూడు విషయాలను భోదించాడు.

**గమనిక**

అపొ.కా 2:38లో చెప్పబడిన ఈ వాక్యం, యోహాను సువార్త 3:5లో దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి కావలసిన రెండు క్రొత్త జన్మలను గూర్చి యేసు చెప్పిన మాటల నెరవేర్పు!

**నీటిజన్మ=యేసుక్రీస్తునామంలో బాప్తీస్మం!**

**ఆత్మ జన్మ= పరిశుద్ధాత్మ నింపుదల**

1. **పశ్చాత్తాపం**
2. **యేసుక్రీస్తు నామములో బాప్తీస్మం ద్వారా పాపక్షమాపణ**
3. **పరిశుద్ధాత్మ వరం పొందుకొనుట**

యేసు ఆపొస్తలులకు ఇచ్చిన మాట ప్రకారం, నీటి మూలముగా మరియు ఆత్మమూలముగానైన తిరిగి జన్మించడం కొరకైన **మరిన్ని ఉదాహరణలను చూద్దాం.** అపొస్తలుల కార్యముల గ్రంధమంతటిలో ఇవి ఉపదేశించబడ్డాయి.

## ఫిలిప్పు సమరయులకు భోదించుట... అపొ.కా-8

కొంత మంది ఆనందాన్ని అనుభవించినపుడు, లేదా యేసును విశ్వసించినపుడు, లేదా బాప్తీస్మం పొందినపుడు స్వతహాగా పరిశుద్ధాత్మను పొందామని చెప్పారు. కాని వాక్యం ఏమి భోదిస్తుంది?

**అపొ.కా 8 :5-8**

వారికి గొప్ప సంతోషము కలిగిందా? అవును .........కాదు........

**అపొ.కా 8 :12**

వారు యేసుక్రీస్తును విశ్వసించారా? అవును .........కాదు........

**అపొ.కా 8 : 14-17**

వారు ఆయన నామములో బాప్తీస్మం పొందారా? అవును .........కాదు........

ఒక ప్రత్యేకమైన రీతిలో, స్పష్టమైన అనుభవంతో పరిశుద్ధాత్మను అనుభవించారా?

అవును .........కాదు........

**పేతురు అన్యులకు భోదించుట అపొ.కా.10...**

కొంతమంది ప్రజలు భక్తి పూర్వకంగా ఉంటే సరిపోతుంది అని చెప్తారు. లేదా అన్యభాషలతో కూడిన పరిశుద్ధాత్మ నింపుదల కేవలం పెంతెకోస్తు దినానికి మాత్రమే అంటారు. ఒకవేళ బైబిల్ ఇది సత్యమని చెప్పినట్లయితే, అది సత్యమే కాని కొర్నేలీ అనుభవం ద్వారా అది సత్యం కాదని వాక్యం నిరూపిస్తుంది. కాబట్టి అతి సత్యం కాదు.

**అపొ.కా 10 : 1,2**

కొర్నేలి ఒక భక్తిపరుడుగా ఉన్నాడా? అవును .........కాదు........

**అపొ.కా 10 : 5,6**

కొర్నేలి కోసం దేవుడు మరింత చేయనుద్దేశం కల్గి ఉన్నాడా? అవును .........కాదు........

**అపొ.కా 10 : 44-46**

పెంతెకోస్తు దినము తర్వాత వారు పరిశుద్ధాత్మను పొందుకుని అన్యభాషలలో మాట్లాడారా?

అవును .........కాదు........

**అపొ.కా 10 : 47,48**

యేసు నామంలో వారు బాప్తీస్మం పొందవలసిన అవసరం ఉందా?

అవును .........కాదు........

## యోహాను శిష్యులకు పౌలు భోదించుట... అపో.కా-19

విశ్వాసులైన అనేక మంది వారికి వాగ్దానం చేయబడిన పరిశుద్ధాత్మ గూర్చి కనీసం వినియుండలేదు. మరికొంతమంది బాప్తీస్మం (లేదా) తిరిగి బాప్తీస్మం పొందడం అవసరం లేదని చెప్తారు. (ఒక వేళ నీవు బాప్తీస్మమిచ్చు యోహాను చేత బాప్తీస్మం పొందితే, వేరోక బాప్తీస్మ నియమము చొప్పున తిరిగి బాప్తీస్మం పొందవలసిన అవసరం ఉందని ఆలోచిస్తావా?) మరికొంతమంది బాప్తీస్మం తీసుకొన్నపుడు ఏమి మాటలు ఉచ్ఛరింపబడ్డాయో అవసరం లేదని చెప్తారు. అయితే బైబిల్ ఈ విషయాన్ని గుర్తించకపోతే ఈ విషయం అవసరం లేదు. కాని బైబిల్ ఈ విషయం గూర్చి మనకు చూపిస్తే?

**అపో.కా 19 : 1,2**

వారు విశ్వాసులు, కాని, పరిశుద్ధాత్మ గురించి గాని,
పరిశుద్ధాత్మను గాని వారు పొందుకున్నారా? అవును .........కాదు........

**అపో.కా 19 :3-5[7]**

యోహాను చేత బాప్తీస్మం పొందిన వారు తిరిగి
యేసు నామంలో బాప్తీస్మం పొందితిరా? అవును .........కాదు........

**అపో.కా 19 : 16**

పరిశుద్ధాత్మను పొందినపుడు తక్షణమే
అన్యభాషలతో మాట్లాడారనే సాక్ష్యం ఉందా? అవును .........కాదు........

**ప్రకటన** **ఈ క్రింది రక్షణ సందేశాలను అపోస్తలులు భోధించినట్లుగా మేము కనుగొన్నాము.**

.... క్రీస్తు జీవితం, మరణము, సమాధి మరియు పునరుత్థానం
.... దేవుని యొద్ద పశ్చాత్తాపం మరియు యేసును రక్షకునిగా విశ్వసించడం
.... యేసుక్రీస్తు నామమున (నీటి బాప్తీస్మము) ముంచుట ద్వారా బాప్తీస్మం
.... పరిశుద్ధాత్మ వరాన్ని పొందుకొనుట (అన్యభాషలతో తక్షణమే మాట్లాడే అనుభవంతో కూడిన సాక్ష్యం)

ఇప్పుడు అపొస్తలుల కార్యములు గ్రంథములో రక్షణ సందేశం గూర్చి అపోస్తలులు ఏం చెప్పారో **మనం చదువుదాం.** మార్పు చెందిన వారికి (మారిన వారికి) వారు వ్రాసిన పత్రికలను చదవడం ద్వారా మనం పూర్తిగా గ్రహించవచ్చు.

# పత్రికలు

పత్రిక ఉపదేశాలు మనం చదివినపుడు 'రక్షణ సువార్త'ను గూర్చి అపొస్తలుల భావన ఎంత బలంగా ఉందో గమనిస్తాం. ఎందుకంటే ఈ విషయంలో వారు విచక్షణ రహితంగా లేరు. ఎందుకంటే యేసుక్రీస్తు వారికి ఇచ్చిన సువార్త మనుష్యులకు తీర్పు తీర్చునని వారికి తెలుసు.

**పేతురు ఏమి చెప్పాడు?**

" మీరు సత్యమునకు విధేయులగుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనియున్నారు... దేవుని వాక్యమూలముగా పుట్టింపబడినవారు... మరియు మీకు ప్రకటింపబడిన సువార్త యీ వాక్యమే" (1 పేతురు 1:22-25)

## దేవుని వాక్యానికి విధేయత మన ఆత్మలను శుద్ధి చేస్తుంది!

**పేతురు అడిగాడు...**

" దేవుని సువార్తకు లోబడని వారి గతి ఏమవును"? (1 పేతురు 4:17-18)

**పౌలు సమాధానం ఇచ్చాడు...**

"ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరుచు దూతలతో కూడ పరలోకం నుండి అగ్ని జ్వాలలతో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికి, సువార్తకు లోబడని వారికి ప్రతి దండన చేయును. అట్టి వారు ఆయన సముఖము నుండియు ఆయన ప్రభావమందలి మహిమ నుండియు పారద్రోలబడి, నిత్య నాశనమను దండన పొందుదురు" (2 థెస్సలోనీకయులకు 1:7-9)

## నిత్యం సువార్తకు విధేయులై యుండటం ప్రాముఖ్యం!

**పౌలు ఏమి చెప్పాడు?**

"అది మరియొక సువార్త కాదుకాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన ఎడల అతడు శాపగ్రస్తుడవును గాక" (గలతీయులకు 1:7-9)

**"కేవలం ఒకే ఒక్క సువార్త మాత్రమే ఉంది!"**

**<u>యాకోబు ఏమి చెప్పాడు?</u>**

“ అందుచేత సమస్త కల్మషమును, విఙ్ఞవీగుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి. ఎవడైనను వాక్యమును వినువాడై యుండి దాని ప్రకారము ప్రవర్తింపని వాడైతే, వాడు అద్దములో తన సహజ ముఖమును చూచుకొను మనుష్యుని పోలియున్నాడు. వాడు తన్ను చూచుకొని అవతలికి పోయి తానెట్టివాడో వెంటనే మరచిపోవును కదా! (యాకోబు 1:21-24)

**వాక్యము మన ఆత్మలను రక్షించగలదు!**

ఏదైనా మనం చేయాలనుకున్నపుడు “వాక్యం అను అద్దం”లో దానిని చూడవలసిన అవసరం ఉందని యాకోబు చెప్తుతూ ఉన్నాడు. **మనం విన్నదాన్ని గూర్చి మనమేమి చేస్తామో ఇప్పుడు పరిశీలిద్దాం...**

# ముగింపు

దేవుని వాక్యము సత్యమని, మనల్ని తీర్పులోనికి తెచ్చునని **నీవు నమ్ముదువా?**

యేసుక్రీస్తు ప్రభువని మరియు రక్షకుడని **నీవు నమ్ముదువా?**

పాపం నుండి వైదొలగి, పశ్చాత్తాపపడి, దేవునికి నీ జీవితం అర్పించాల్సిన అవసరం ఉందని **నీవు నమ్ముదువా?**

యేసుక్రీస్తు నామములో నీటి బాప్తీస్మం వాక్యపరమైనదని, **నీవు నమ్ముదువా?**

పరిశుద్ధ గ్రంధంలో వారు చేసినట్లుగా నేడు పరిశుద్ధాత్మ యొక్క బాప్తీస్మం నీ కోసమేనని, పరిశుద్ధాత్మను పొందినపుడు అన్యభాషలతో మాట్లాడుదువని **నీవు నమ్ముదువా?**

**ఈ విషయాలన్నిటిని నీవు నమ్మినట్లయితే
ఆయన నీకోసం కలిగి యున్నవన్ని నీవు
అనుభవించడానికి అనుమతించమని
ఇప్పుడే ప్రార్థన చేయి!**

# అనుబంధ లేఖనములు

1) **మత్తయి 7:13-24-** అబద్ధ ప్రవక్తల గూర్చి దేవుని హెచ్చరిక మరియు వాక్యం వినువారిగా గాక, గైకొనువారిగా ఉండటంలో ఉన్న ప్రాముఖ్యత.

2) **మత్తయి 16:15-9** యేసుక్రీస్తు ఎవరు అన్న ప్రత్యక్షత పేతురు కలిగి యుండటం వలన "పరలోకపు తాళపు చెవులు" పేతురుకి ఇవ్వబడ్డాయి.

3) **గొప్ప ఆజ్ఞ- ఇతర వచనములు**

మత్తయి 28:18-20లో "నామము" అనేది బాప్తీస్మం గురించిన ఆజ్ఞకు ఏకవచనం. ఈ విషయంలో అపొస్తలులు ఈ ఆజ్ఞకు లోబడి యేసుక్రీస్తు నామంలో మాత్రమే బాప్తీస్మం ఇచ్చారు మరియు ఇక్కడ వ్రాయబడియున్న పేర్లను అనగా 'నామములను' ఉపయోగించలేదు (అపొ.కా.4 :12). మార్కు 16:15-18 నీటి బాప్తీస్మం యొక్క ప్రాధాన్యతను మరియు నమ్మిన వారి వలన కనబడు సూచక క్రియలను గూర్చి లేఖనం వివరిస్తుంది.

4) **మత్తయి 16 : 15-19**

"పరలోకరాజ్యపు తాళపు చెవులు" కల్గియున్న పేతురు, వాటిని "పరలోక ద్వారాన్ని" తెరవడానికి ఉపయోగిస్తున్నాడు. ఎలాగంటే నిజమైన రక్షణ సువార్తను మొట్టమొదటిసారిగా భోదించడం ద్వారా.

5) **అపొ.కా 8:35-39**

ఐతియొపీయుడైన నపుంసక అధికారికి ఫిలిప్పు యేసును గూర్చి ప్రకటించినపుడు బాప్తీస్మం గురించి చెప్పి ఉండవచ్చు. ఎందుకంటే ఆ నపుంసకుడు నీళ్ళలో బాప్తీస్మం ఇమ్మని అడిగాడు బాప్తీస్మము అను మాటకు గ్రీకులో **"బాప్టో"** భాషాంతరమున పూర్తిగా "నీటిలో మునుగుట" లేదా "ముంచుట" (రోమీయులకు 6:3,4)

6) **అపొ.కా 10:34-43**

పేతురు యేసుక్రీస్తు జీవితం గూర్చి, మరియు ఆయన దైవత్వం, మరణము సమాధి మరియు పునరుత్థానం గూర్చి ప్రకటించాడు.

7) **1 పేతురు 3:20-21**

పేతురు ప్రకారం రక్షణ ప్రణాళికకు బాప్తీస్మం అనేది ప్రాముఖ్యమైనది.

**"ఆయన యొక్క అద్భుతమైన వెలుగులోకి ఎల్లప్పుడు నడచుటకు సువార్తలు, అపొస్తలుల కార్యములు మరియు పత్రికలను సవివరంగా అధ్యయనం చేయమని మిమ్మును ప్రోత్సహిస్తున్నాము."**

# నోట్స్

ONE
HOUR
BIBLE
STUDY
.COM

MINISTRY INFORMATION

**An IHML Publication**
Galen Walters, publisher / co-author

To order printed copies in English or Spanish:
www.intohismarvelouslight.com
To make phone contact, email the publisher at
publisher@intohismarvelouslight.com

© 1987; 2021

All Rights Reserved.
This publication may not be reproduced in part or full
except by written consent of the publisher.

English and Spanish version printed in the U.S.A.
All other versions printed locally in their region.